
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 18 జూలై 2024 | పేజీలు 8

పత్రికా సమావేశంలో బీజేపీ నిజాంపేట్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్..

- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కి 2020లో మూడెకరాల స్థలం కేటాయించిన కలెక్టర్..
- సర్వే నెంబర్ 233/1,3లో (Lr no.LC/886/- 2020)లో స్థలం కేటాయింపు..
- కార్యాలయం నిర్మాణం కోసం హద్దులు ఏర్పాటు చేసి కార్పొరేషన్‌కు స్వాధీనం..
- సదరు స్థలంలో వ్యవసాయం చేశాం, తమదేనని హైకోర్టును ఆశ్రయించిన ప్రైవేటు వ్యక్తులు..
- కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి 2024 మార్చి 3న శంకుస్థాపన..
- ఓ బీఆర్ఎస్ నాయకుడు 2022 డిసెంబర్‌లో కార్పొరేషన్ స్థలాన్ని వేరే చోటకు మార్పు..




# రూ.100 కోట్లు విలువైన..!
# కార్పోరేషన్ స్థలం కబ్జాకు స్కెచ్..?

## నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ప్రెస్‌మీట్..



నగర పాలక సంస్థ కార్యాలయము - నిజాంపేట్
మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా
సర్కులర్

తేది : 01.03.2024

గౌరవ మేయర్ మరియు మునిసిపల్ కమీషనర్ గారి ఆదేశానుసారం తేది.02.03.2024 శనివారం రోజున, ఉదయం 9.30 గం.ల.కు నిజాంపేట్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతిపాదిత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవనం కోసం స్థలాన్ని శుభ్రపరచడం మరియు వార్డు నెం.02 లో ఈ క్రింద తెలిపిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించుట మరియు శంకుస్థాపన కార్యక్రమము కలదు.

| Sl. No | Ward No | Name of the work | Est. cost (in lakhs) | Remarks |
|---|---|---|---|---|
| 1 | General | Cleaning of site for Proposed Municipal Corporation Office Building | 10.00 | Foundation |
| 2 | 2 | Laying of CC Roads in GPR Layout | 99.00 | Inauguration |
| 3 | 2 | Laying of CC Road from the Tileco to Surya Residency in Simhapuri Colony main road | 18.00 | Inauguration |
| 4 | 2 | Laying of CC Road from Rudra Kuteer to Plot No 20 beside Royal Village & from Lohitha Apartment to Back Side Royal Village Villas | 47.00 | Inauguration |
| 5 | 2 | Laying of CC Road from SVLN Apartment to Suman Nilayam & from sai eilte residency to plot no 4 & 5 to compound wall sri chaitanya Rain bow campus | 26.00 | Inauguration |
| | | Total | 200.00 | |

కావున, ఈ కార్యక్రమానికి గౌరవ డిప్యూటీ మేయర్, కర్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ప్రార్థన.

ఇట్లు

Sd/-
మునిసిపల్ కమీషనర్
నిజాంపేట్ నగర పాలక సంస్థ

ప్రభుత్వ కార్యాలయం నిర్మాణానికి..! స్వయంగా జిల్లా కలెక్టర్ కేటాయించిన స్థలాలకు కూడా రక్షణ లేకుండా పోతోంది.. మరోవైపు అధికార యంత్రాంగం కూడా కబ్జాదారులకే పట్టం కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. సదరు ప్రభుత్వ స్థలంలో సరిగ్గా నాలుగు నెలల క్రితం..! మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి,ఈమధ్యనే స్థానిక మేయర్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన స్థలాన్ని..! అప్పనంగా కొట్టేసేందుకు స్కెచ్ వేశారని..! నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ పత్రికా సమావేశంలో తెలిపారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ వర్, జూలై 17:

-2లో

# రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలి



హైదరాబాద్ పెన్ పవర్: రైతు రుణ మాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేపు సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్?కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# హరీశ్ మెడలో టీఆర్ఎస్ కండువా..
# పార్టీ పేరు మారబోతోందా..?

### సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్
### మరో మారు యూటర్న్ పై చర్చ
### ఆరేళ్ల పాటు టీఆర్ఎస్ పేరు ఫ్రీజింగ్ లో పెట్టిన ఈసీ
### కమిషన్ అంగీకరిస్తేనే టీఆర్ఎస్, కారు గుర్తు?

హైదరాబాద్ పెన్ పవర్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత కండువా మార్చారు. ఆయన మెడలో టీఆర్ఎస్ కండువా దర్శనమిచ్చింది. పటాన్ చెరులో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హరీశ్ రావు హాజరయ్యారు. ఆయన వెంట ఉన్న వాళ్లంతా బీఆర్ఎస్ కండువాలు ధరించగా హరీశ్ మాత్రం టీఆర్ఎస్ కండువా వేసుకున్నారు. బీఆర్ఎస్ పేరును మార్చబోతున్నారంటూ చర్చ జరుగుతున్న నేపథ్యంలో కనిపించిన కండువా మరో మారు చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ



రాష్ట్ర సమితిని గులాబీ బాస్ భారత రాష్ట్ర సమితిగా మార్చిన విషయం తెలిసిందే. పేరుమారిన తర్వాత జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో

-2 లో

# రూ.100 కోట్లు విలువైన..! కార్పొరేషన్ స్థలం కబ్జాకు స్కెచ్..?



2024 మార్చి 3న నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయానికి శంకుస్థాపన.. ఫైల్ ఫొటో..



శంకుస్థాపనలో కొబ్బరి కాయ కడుతున్న మేయర్..

## కలెక్టర్ కేటాయించిన స్థలం కబ్జాకు శ్రీకారం..

మేడ్చల్ జిల్లాలో కబ్జాకు కాదేది అనర్హం.. అన్న చందంగా తయారైంది.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మించడానికి 2020 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వ ర్లు నిజాంపేట్, సర్వేనెంబర్ 233/1,3లో మూడు ఎకరాల స్థలం కేటాయించగా..! (Lr. no:LC/886/2020) కలెక్టర్ ఆదేశానుసారం 2020 మే 30న రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారుల సమక్షంలో సర్వే చేయగా 4.19 ఎకరాల ప్రభుత్వ స్థలం తేలింది.. సదరు మొత్తం స్థలాన్ని,నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణం కోసం హద్దులు ఏర్పాటు చేసి కార్పొరేషన్‌కి స్వాధీనం చేశారు.. కానీ కార్పొరేషన్‌కి కేటాయించిన స్థలం తమదే అం టూ, తాము వ్యవసాయం చేశామని కొందరు ప్రైవేటు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించారు.. కేసు నెంబర్ (wp.no:18705/2020, 15675/2020,20442/2021,18772/2021,18306/2021,1078/2021) కానీ ఈ కేసులు పెండింగ్‌లో ఉండగా..! 2022 డిసెంబర్‌లో స్థానిక మేయర్ భర్త, సదరు కార్పొరేషన్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడానికి..! కార్పొరేషన్ స్థలాన్ని సర్వే నెంబర్ 186 కు మార్చుతూ తీర్మానం చేసినట్లు నిజాంపేట్ కార్పొరే షన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆరోపించారు..

## ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినప్పటికీ కబ్జాకు స్కెచ్..!

కార్పొరేషన్ స్థలం కబ్జా వ్యవహారాన్ని పసిగట్టిన బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు సర్వే నెంబర్ 233/1 లోనే కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణం జరగాలని ఎంపీ ఎలక్షన్‌లో బీఆర్ఎస్ పార్టీకి, లబ్ధి చేకూరాలని, ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద సుమారు 10 లక్షలు వ్యయంతో..! కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి 2024 మార్చి 3న ఎమ్మెల్యే కే.పి వివేకానంద శంకుస్థాపన చేశారు.. కానీ ఇటీవల కాలంలో ఈ కార్పొరేషన్ 4.19 ఎకరాల స్థలాన్ని కొట్టేయడానికి స్కెచ్ వేసిన ప్రవేటు వ్యక్తులకు సహకారంగా ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గతంలో 6కేసులు వేసిన ఏడుగురు వ్యక్తులే మళ్లీ 59 జీవో కింద, సదరు కార్పొరేషన్ స్థలం 4.19 ఎకరాలపై దరఖాస్తు చేసుకుని..! తమకు రెగ్యులర్ చేయాలని హైకోర్టులో కేసు వేశారు.. (WP:18995/2024) విచారణకు నేడు 18 తారీకు వస్తుందని, కార్పొరేషన్ కేటాయించిన స్థలం జీవో 59 ఎలా దరఖాస్తు చేసుకున్నారని బీజేపీ నాయకులు ప్రశ్నించారు..

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం చెంది పదేళ్ళు గడిచినా చాలావరకు సొంత భవనాలు లేకపోవడం బాధాకరం.. రూ. వేలకోట్లు విలువచేసే సర్కారు భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటి కీ..! సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే కానీ..! చర్యలు తీసుకున్న దాఖలాలు అరుదుగా చూస్తున్నాం..! ఒక్క కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యంత ఆదాయం సమకూర్చే రిజిస్ట్రేషన్ కార్యాలయం..! నేటికీ అద్దె భవనంలోనే కొనసాగుతుంది.. కూతవేటు దూరంలో సర్వే నెంబర్ 49 ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు ప్లాట్‌లుగా విభజించి లక్షలు దండుకుంటున్నారు.. ఇదంత రెవెన్యూ అధికారులకు తెలియకుండానే జరుగు తుందా..? వార్తా కథనాలతో, తహశీ ల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం.. 80 శాతం ప్రభుత్వ భూములు కోర్టులను తప్పుదోవ పట్టించి, తెచ్చిన ఆర్డర్‌లతో కబ్జాలకు శ్రీకారం చుట్టినవే.. కబ్జాదా రులకు లేని ఆంక్షలు అధికారులకు అడ్డు రావడం శోచనీయం..

## కౌంటర్ అఫిడవిట్ చేయకుండా అధికారులను మేనేజ్..?

సదరు కార్పొరేషన్ స్థలాన్ని ఎందుకు రిజర్వ్ చేయలేదని, ప్రస్తుతం హైకోర్టులో కేసు (WP:18995/2024) విచారణ సందర్భంగా రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు కౌంటర్ అఫిడవిట్ సమర్పించవద్దని, అధికారులను పిలిచి మాట్లాడడం, అందుకు అధికారులు అక్రమార్కులకు సహకరించే ధోరణితో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఒకవైపు ప్రజా ఆస్తులు కాపాడుతామని వివిధ చట్టాలను, వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్ఫూర్తిని స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడిచడమేనని విమర్శించారు.. హడావిడిగా ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కార్పొరేషన్ స్థలంలో కార్యాలయం నిర్మాణం ప్రారంభోత్సవం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందకు ఇవన్నీ తెలియకుండా జరుగుతున్నాయా,అంటూ ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా 100 కోట్ల విలువైన కార్పొరేషన్ స్థలాన్ని కాపాడలేని యెడల, సంబంధిత అధికారులని, ప్రజాప్రతినిధులను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని బీజేపీ హెచ్చరించారు.. సహకరించిన మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పై అధికారుల ఫిర్యాదు చేస్తామని బిజెపి నాయకులు ఆకుల సతీష్ హెచ్చరించారు. ఈ పత్రికా సమావేశంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఆమలేశ్వరి, అరుణ్ కుమార్, కవిత రెడ్డి, మాధవరావు, కుమార్ గౌడ్, ఎల్లస్వామి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ మెడలో టీఆర్ఎస్ కండువా.. పార్టీ పేరు మారబోతోందా..?

- మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ బొక్క బోర్లాపడింది. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల తర్వాత యూటర్న్ తీసుకొనేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామని ఆ పార్టీ కీలక నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రులు కూడా ఈ విషయాన్ని చెబుతూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి'పేరు ఇతరులకు కేటాయించకుండా ఎన్నికల సంఘం ఆరేళ్ల పాటు ఫ్రీజ్ చేసింది. తిరిగి టీఆర్ఎస్‌గా పేరు మారాలంటే ఎన్నికల సంఘం అంగీకరించాల్సి ఉంటుంది. అలా అయితేనే పార్టీ ఎన్నికల చిహ్నం 'కారు గుర్తు'తిరిగి దక్కుతుంది. పేరు మార్పుకు అవసరమైతే పార్టీ నియమావళిని సవరించాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ అంశాలపై పార్టీ అధ్యయనం చేస్తోందని తెలుస్తోంది. అయితే ఈ తరుణంలో హరీశ్ రావు టీఆర్ఎస్ కండువా ధరించడం హాట్ టాపిక్ గా మారింది.

# అప్పులతో ఇబ్బందులా...అయితే జులై 19 రోజున శివయ్యకు వీటితో అభిషేకం చేయండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** హిందూ మతంలో ప్రదోష వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఈ ఉపవాసం శివ పార్వతులకు అంకితం చేయబడింది. ఈ పవిత్రమైన రోజున భక్తులు శివయ్యకు ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం ఉండి శివాలయానికి వెళ్తారు. ఈసారి శుక్ర ప్రదోష వ్రతం 2024 జులై 19 శుక్ర వారం నాడు ఆచరించాల్సి ఉంది. శుక్రవారం నాడు వస్తుంది. కనుక దీనిని శుక్ర ప్రదోష వ్రతం అంటారు. శుక్ర ప్రదోష వ్రతం శివునికి అంకితం చేయబడిన చాలా ముఖ్యమైన ఉపవాసంగా పరిగణించబడుతుంది. శుక్ర ప్రదోష వ్రతాన్ని సంధ్యా కాలంలో పాటిస్తారు. ఇది శివుడిని ఆరాధించడానికి అత్యంత పవిత్రమైన సమయంగా పరిగణించబడుతుంది. ప్రతినెల ప్రదోష వ్రతం జరుపుకుంటారు. ఈ నెల జులై 19వ తేదీన ప్రదోష వ్రతం వచ్చింది. హిందూ మతంలో ప్రదోష వ్రతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. శుక్రవారం ప్రదోష వ్రతం రావడం వల్ల దీన్ని శుక్ర ప్రదోష వ్రతంగా పిలుస్తారు. ఈ రోజున శివపార్వతులను పూజిస్తారు. శివుడిని ఆరాధించడం వల్ల విశేషమైన అనుగ్రహం లభిస్తుంది. ప్రదోష సమయంలో పూజ చేయడం వల్ల జాతకంలో దోషాలు ఏమైనా ఉంటే శివుడి ఆశీస్సులతో అవి తొలగిపోతాయి.

ఈ ఏడాది మకర రాశిపై ఏలినాటి శని ప్రభావం ఉంటుంది. అలాగే కుంభం, మీన రాశి, వృశ్చికం, కర్కాటక రాశిపై అర్ధాష్టమ శని ప్రభావం ఉంటుంది. శనికి సంబంధించిన దోషాలు ఉన్న వ్యక్తి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. వ్యక్తిగత జీవితం సమస్యలతో నిండిపోతుంది. వాటిని తొలగించుకోవడం కోసం ప్రదోష వ్రతం రోజు భోళా శంకరుడికి ప్రత్యేక ఆరాధన చేయాలి. ఆ రోజు శివలింగానికి కొన్ని వస్తువులు సమర్పించడం వల్ల మహా దేవుడు అనుగ్రహం పొందుతారు. శివుడు అభిషేక ప్రియుడని అందరికీ తెలిసిందే. అందుకే ప్రదోష వ్రతం రోజున శివలింగానికి తప్పనిసరిగా పంచామృతాలతో అభిషేకం చేస్తే శివుని ఆశీస్సులు లభిస్తాయి. శని దేవుడి చెడు దృష్టి తొలగిపోతుంది. జీవితం సాఫీగా సాగుతుంది. సమస్యల నుంచి బయట పడతారు.



పెరుగు: శివలింగానికి పెరుగుతో అభిషేకం చేయడం వల్ల జీవితంలో స్థిరత్వం ఏర్పడుతుంది. శని దోషం నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాక పాత అప్పుతో ఇబ్బంది పడుతుంటే లేదా అప్పుల భారం పెరిగిపోతుంటే ఖచ్చితంగా శుక్ర ప్రదోష వ్రతం రోజున శివలింగానికి పెరుగును సమర్పించాలి. దీని ద్వారా శుభ ఫలితాలు లభిస్తాయని, రుణ విముక్తి పొందవచ్చని పండితులు చెబుతున్నారు.

నెయ్యి: ప్రదోష వ్రతం రోజు శివలింగానికి స్వచ్ఛమైన నెయ్యితో అభిషేకం చేస్తే శివుని అనుగ్రహం లభిస్తుంది. నెయ్యితో అభిషేకం చేయడం వల్ల మనసు ధైర్యంగా ఉంటుంది. సమస్యల్ని ఎదుర్కోగల సామర్థ్యం వస్తుంది.

**గంధం:** శివలింగానికి గంధం రాయాలి. అలా చేయడం ఎలా జీవితంలో గౌరవం, కీర్తి ప్రతిష్టలకు ఎప్పుడు లోటు ఉండదు.

**తేనె:** పంచామృతాలలో ఒకటైన తేనెతో కూడా శివలింగాన్ని అభిషేకించాలి. మత విశ్వాసాల ప్రకారం తేనె సమర్పించడం వల్ల మాటల్లో మాధుర్యం పెరుగుతుంది.

**నీరు:** పంచామృతాలు లేకపోయినా చెంబుడు స్వచ్ఛమైన నీటితో అభిషేకం చేసినా చాలు శివుడు ప్రసన్నుడు అవుతాడు. ఓం నమః శివాయ అనే మంత్రాన్ని జపిస్తూ శివలింగానికి నీటిని సమర్పించాలి. ఫలితంగా మనశ్శాంతి లభిస్తుంది.

**పాలు:** శివలింగానికి పాలతో అభిషేకం చేయడం వల్ల శివుడు సంతోషిస్తాడు. ఆవుపాలతో మాత్రమే అభిషేకం చేయాలి. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, వ్యాధుల నుంచి ఉపశమనం పొందేందుకు శివలింగానికి పాలతో అభిషేకం చేయాలి. అలానే ఎంత కష్టపడి పనిచేసినా ఆశించిన ఫలితాలు రాకపోతే శుక్ర ప్రదోషం రోజున శివలింగానికి పాలు సమర్పించడం వల్ల కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి

**పంచదార:** పంచామృతాల్లో ఒకటైన పంచదారతో శివలింగానికి అభిషేకం చేస్తారు. ఇలా చేయడం శు భప్రదంగా భావిస్తారు. శివలింగానికి పంచదార సమర్పిస్తే ఇంట్లో సుఖసంతోషానికి ఎటువంటి లోటు ఉండదు.

**కుంకుమపువ్వు:** శివలింగానికి కుంకుమ పువ్వు సమర్పించడం వల్ల శివుని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అలాగే శివునికి కుంకుమపుతో తిలకం పెట్టడం వల్ల మాంగల్య దోషం నుంచి విముక్తి కలుగుతుంది.

**సుగంధ ద్రవ్యాలు:** శివలింగానికి సుగంధ ద్రవ్యాలు సమర్పించడం వల్ల శివయ్య ఆశీస్సులు లభిస్తాయి. మనసు శుద్ధి అవుతుంది. తామసిక ధోరణుల నుంచి బయటపడతారు. వీటితో పాటు శని అనుగ్రహం పొందటం కోసం రావి, శమీ చెట్టును పూజించాలి. నెయ్యి దీపం వెలిగించాలి.

**పితృదోషం నుండి ఉపశమనం పొందడానికి :** పితృదోషం తొలగిపోవాలన్నా, పూర్వీకులను ప్రసన్నం చేసుకోవాలన్నా శుక్ర ప్రదోష వ్రతం రోజున శివలింగానికి నల్ల నువ్వులను సమర్పించాలి. దీని ద్వారా పితృదోషం నుంచి విముక్తి పొంది సుఖ సంతోషాలు పొందవచ్చని నమ్ముతారు.

**సంతోషకరమైన వైవాహిక జీవితం:** వివాహం జరగడంలో ఆటంకాలు ఏర్పడినా, వైవాహిక జీవితంలో ఉద్రిక్తతలు ఏర్పడితే ఖచ్చితంగా శుక్ర ప్రదోష వ్రతం రోజున శివలింగానికి బిల్వ పాత్రలను సమర్పించండి. ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అదే సమయంలో వ్యక్తి శాశ్వతమైన ఫలాలను పొందుతారని నమ్ముతారు. సుఖ సంతోషాలతో పాటు అదృష్టం కుడా కలిసి వస్తుందని నమ్మకం.


# దుబాయ్ యువరాణి సంచలన నిర్ణయం... బిడ్డ పుట్టిన రెండు నెలలకే విడాకులు

**యూఏఈ ప్రధాని కుమార్తె షైకా సోషల్ మీడియా పోస్టు సంచలనం**

**2023లో ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనాతో వివాహం**

**ఇటీవలే తొలి బిడ్డ జననం.. అంతలోనే విడాకులు**

హైదరాబాద్ పెన్ పవర్:తొలి బిడ్డ పుట్టిన రెండు నెలలకే దుబాయ్ యువరాణి షైకా మహ్రా మహ్మద్ రషీద్ అల్ మక్తూమ్ విడాకులు తీసుకుంటున్నట్టు ప్రకటించడం సంచలనం సృష్టించింది. యువరాణి షైకా... యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధానమంత్రి, దుబాయ్ పాలకుడు షేక్ మహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె. దుబాయ్ కి చెందిన సంపన్నుడు, ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనా బిన్ మహ్మద్ అల్ మక్తూమ్ తో యువరాణి షైకా వివాహం 2023 మే 27న జరిగింది.



ఇటీవలే షైకా, మనా దంపతులకు తొలి సంతానం కలిగింది. అంతలోనే విడాకులు తీసుకుంటున్నట్టు యువరాణి షైకా ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశం అయింది. అది కూడా ఆమె తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా విడాకుల ప్రకటన చేశారు. ప్రియమైన భర్తకు... మీరు ఇతరుల సాహచర్యాన్ని ఇష్టపడుతున్నారు... అందుకే మీ నుంచి విడాకులు తీసుకుంటున్నాను... ఇట్లు మీ మాజీ భార్య అంటూ సంచలన పోస్టు పెట్టారు.

కాగా, షైకా, మనా ఇద్దరూ ఇప్పటికే సోషల్ మీడియాలో ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. తామిద్దరూ కలిసి దిగిన ఫొటోలను కూడా డిలీట్ చేసేశారు. దుబాయ్ యువరాణి షైకా బ్రిటన్ లోని ప్రముఖ విద్యాసంస్థల్లో చదువుకున్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో స్పెషలైజేషన్ చేశారు. ప్రస్తుతం ఆమె మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు.

# కేజ్రీవాల్ పిటిషన్‌లపై ముగిసిన వాదనలు... తీర్పు రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు

**సీబీఐ అరెస్ట్, మధ్యంతర బెయిల్‌పై ముగిసిన వాదనలు**

**రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ 29కి వాయిదా**

**కేజ్రీవాల్ తరపున అభిషేక్ మనుసింఘ్వీ, విక్రమ్ చౌదరి వాదనలు**

**సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీపీ సింగ్ వాదనలు**



హైదరాబాద్ పెన్ పవర్:మద్యం పాలసీ కేసులో తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. అరెస్ట్‌ను సవాల్ చేసిన పిటిషన్‌తో పాటు మధ్యంతర బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును కూడా ఢిల్లీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ పిటిషన్లపై కోర్టులో వాదనలు ముగిశాయి. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణను జులై 29కి వాయిదా వేసింది.కేజ్రీవాల్ తరపున అభిషేక్ మనుసింఘ్వీ, విక్రమ్ చౌదరి, సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీపీ సింగ్ వాదనలు వినిపించారు.

కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అని... ఉగ్రవాది కాదని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. కొన్ని నెలలుగా జైల్లో ఉన్నా ఆయనను సీబీఐ అరెస్ట్ చేయలేదని.. ఈడీ కేసులో ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన వెంటనే ఆయన్ని అరెస్ట్ చేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు సైతం మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసిందని.. ఆ తర్వాత లొంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిందని.. కోర్టు నిర్ణయం కచ్చితంగా సరైందే అన్నారు. కేజ్రీవాల్ ఎక్కడకూ పారిపోవడం లేదన్నారు. తప్పుడు కేసులో ఆయనను అరెస్ట్ చేశారని ఆరోపించారు. విచారణకు కేజ్రీవాల్ ఎప్పుడూ సహకరిస్తూ వచ్చారన్నారు. నిద్రపోతున్న సమయంలో కేజ్రీవాల్ షుగర్ లెవల్స్ ఐదుసార్లు పడిపోయాయని.. ఇది ఆందోళన కలిగించే అంశమన్నారు. నిద్రపోతున్న సమయంలో షుగర్ లెవల్స్ తగ్గడం ప్రమాదకరమన్నారు. ఈ కేసులో అందరికీ బెయిల్ వచ్చిందని, కేజ్రీవాల్‌కు మాత్రం రాలేదన్నారు. వాస్తవాలను పరిశీలించి బెయిల్‌ను మంజూరు చేయాలని కోరారు. కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు చట్టం ప్రకారం అనుమతి అవసరమని సీబీఐ తరఫు న్యాయవాది డీపీ సింగ్ వాదించారు. ఈ కేసులో జనవరిలో సాక్షిగా మారిన మాగుంట వాంగ్మూలం ఇచ్చారని పేర్కొన్నారు. అంతకుముందు ఏం చేయలేదన్నారు. దర్యాప్తు సంస్థగా సీబీఐకి సొంత హక్కులు ఉన్నాయని.. ఏ నిందితుడిపై ఛార్జిషీట్‌ను ఎప్పుడు దాఖలు చేయాలి.. ఏ నిందితుడిని ఎప్పుడు పిలవాలో నిర్ణయించే హక్కు ఉందని పేర్కొన్నారు.

# జుట్టు సమస్యలా.. బాధ ఎందుకు దండగ..
# ఆలివ్ ఆయిల్ ఉందిగా.. అండగా..

**హైదరాబాద్ పెన్ పవర్:**రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం, జీవనశైలిలో మార్పుల కారణంగా జుట్టుకు సంబంధించిన సమస్యలు ఎక్కువవుతున్నాయి. జుట్టు పొడిబారడం, నిర్జీవంగా మారడం, రాలడం అనేది సాధారణ సమస్యగా మారింది. జుట్టు సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తులు మార్కెట్‌లో పుష్కలంగా లభిస్తాయి. అయితే, ఇలాంటి జుట్టు సమస్యలకు ఆలివ్? ఆయిల్? తో చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిని కరెక్ట్‌గా అప్లై చేస్తే.. జుట్టు సంరక్షణలో ఉత్తమ ఫలితాలుంటాయంటున్నారు.

పాతికేళ్లు కూడా రాకముందే జుట్టు ఊడిపోవడం, తెల్లబడిపోవడం వంటి సమస్యలతో యువత సతమతమవుతోంది. అబ్బాయిలేమో బట్టతల వచ్చేసిందని.. అమ్మాయిలేమోజుట్టు పల్చగా మారిపోయిందని డిప్రెషన్లోకి వెళ్తున్నారు. అలాగే జుట్టు సమస్యలకు ఎన్నో చిట్కాలు ప్రయోగించి విసిగిపోతుంటారు.

జుట్టు సమస్యలతో బాధపడేవాళ్లు ఆందోళన చెందకుండా ఆలివ్ ఆయిల్ వాడితే పరిష్కారం ఉంటుందని చెబుతున్నారు నిపుణులు.



ఆలివ్ నూనెలో ఉండే విటమిన్ –ఇ, యాంటీ ఆక్సిడెంట్లు తల మీద ఉన్న చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఆ నూనెతో మర్దనా చేయడం వల్ల జుట్టు పొడిబారడం, తెల్లబడటం వంటి సమస్యలు తగ్గడంతో పాటు కుదుళ్లు దృఢంగా మారతాయి. అలాగే చుండ్రు కారణంగా పొడిబారిన జుట్టుకి ఆలివ్ నూనెతో మర్దన చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆలివ్ నూనెతో మర్దనా చేయడం వల్ల ఎండవేడిమి కారణంగా ఆగిపోయిన మెలనిన్ వర్ణద్రవం తిరిగి ఉత్పత్తి అయ్యి కురులు నల్లగా నిగనిగలాడతాయి. అంతేకాదు, రసాయనాలు కలిసిన షాంపూలు వాడటం వల్ల జుట్టు దెబ్బతింటుంది. అలాంటప్పుడు ఆలివ్ నూనెతో బాగా మర్దనా చేసి అరగంట తర్వాత తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు, మూడు సార్లు చేస్తే.. జుట్టు నల్లగా, మృదువుగా మారుతుంది.

తలస్నానం చేసినా కొన్నిసార్లు జుట్టులో మెరుపు కనిపించదు. బలహీనంగా, నిర్జీవంగా కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కాచి చల్లార్చిన గ్రీన్ టీని ఆలివ్ నూనెలో కలిపి జుట్టుకి రాసి ఆరనివ్వాలి. తర్వాత గంటాగి తలస్నానం చేయాలి. దీనివల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. మెరుపూ కనిపిస్తుంది. చుండ్రు కారణంగా పొడిబారిపోయిన జుట్టుకి ఆలివ్‌నూనెతో మర్దన చేయడం వల్ల మంచి పలితం ఉంటుంది. ఆలివ్ నూనెతో మర్దన చేయడం వల్ల ఎండవేడిమి కారణంగా ఆగిపోయిన మెలనిన్ వర్ణద్రవ్యం తిరిగి ఉత్పత్తి అవుతుంది. దీంతో కురులు నల్లగా నిగనిగలాడతాయి.జుట్టు బలహీనంగా మారి ఊడిపోతున్నప్పుడు కొబ్బరిపాలల్లో చెంచా ఆలివ్‌నూనె, కాస్త కలబంద గుజ్జు, మూడు గుడ్లలోని తెల్లసొన

కలిపి బాగా గిలకొట్టి తలకు పూతలా వేసుకోవాలి. అరగంట తర్వాత గాఢత తక్కువ షాంపుతో తలస్నానం చేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలాగే నాలుగుచుక్కల అల్లం రసంలో కొద్దిగా ఆలివ్‌నూనె చేర్చి జుట్టు కుదళ్లకు పట్టించాలి. గంటయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల కుదుళ్లు దృఢంగా మారతాయి. ఆలివ్ ఆయిల్‌లో వెల్లుల్లి పొట్టును కాల్చిన పొడిని కలిపి తలకు రాసుకుంటే జుట్టు త్వరగా నెరవదు. ఆలివ్ ఆయిల్‌లో కోడిగుడ్డులోని తెల్లసొనను కలిపి, తలకు అప్లై చేయాలి. తర్వాత తలస్నానం చేస్తే జుట్టు మెత్తగా మారుతుంది. వెంట్రుకలు రాలిపోవటాన్ని నివారించవచ్చు

## ముచ్చుమర్రి బాలిక హత్య కేసులో ఇద్దరు పోలీసు అధికారులపై వేటు

ముచ్చుమర్రిలో బాలికపై హత్యాచారం

అత్యాచారం చేసి బాలికను చంపేసిన మైనర్ బాలురు

విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించారంటూ సీఐ, ఎస్సైపై సస్పెన్షన్




**హైదరాబాద్ పెన్ పవర్:**నంద్యాల జిల్లా ముచ్చుమర్రి బాలిక హత్యాచారం కేసులో పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కర్నూలు రేంజి డీఐజీ విజయరావు ఇద్దరు పోలీసుల అధికారులపై ససెన్షన్ వేటు వేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణ ఉల్లంఘించారంటూ నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్సై జయశేఖర్ లను సస్పెండ్ చేశారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఐజీ హెచ్చరించారు. ముచ్చుమర్రిలో ఓ బాలికపై ముగ్గురు మైనర్ బాలురు అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేయడం తెలిసిందే. ఈ విషయాన్ని బాలురు తమ పెద్దలకు తెలియజేయగా, అందులో ఓ బాలుడి తండ్రి, మరో బాలుడి పెదనాన్న బాలిక మృతదేహానికి రాళ్లు కట్టి కృష్ణా నదిలో విసిరేశారు. ఈ ఘటనలో పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కృష్ణా నదిలో బాలిక మృతదేహం కోసం గాలింపు చేపట్టారు.

## ఒడిశా నైని బ్లాక్ ఉత్పత్తిపై భట్టివిక్రమార్క సమీక్ష

4 నెలల్లో నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని సూచన

నిర్వాసితులకు ఉపాధి కల్పించాల్సి ఉందన్న ఉపముఖ్యమంత్రి

వారికి అర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒడిశా నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తికి సంబంధించి తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క బుధవారం సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 4 నెలల్లో నైనీ బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని సూచించారు. నైనీ బ్లాక్ బొగ్గు తవ్వకాల నేపథ్యంలో అక్కడి నిర్వాసితులకు ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. నిర్వాసితులకు అర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు.

## నెలకు రూ.22,000 జీతం.. 2,216 'ఎయిర్‌పోర్టు లోడర్' ఖాళీలు.. ముంబైకి పోటెత్తిన 25,000 మంది అభ్యర్థులు!

ఎయిర్‌పోర్టు లోడర్ ఉద్యోగాల కోసం పోటెత్తిన ఆశావహులు

రద్దీని నియంత్రించడానికి ఇబ్బందిపడ్డ ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో నిరుద్యోగ పరిస్థితులకు అద్దం పట్టే ఘటన ఒకటి ముంబై మహానగరంలో మంగళవారం వెలుగుచూసింది. ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్‌లో ఖాళీగా ఉన్న 2,216 ఎయిర్‌పోర్ట్ లోడర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించగా.. ఏకంగా 25,000 మందికి పైగా ఆశావహులు పోటెత్తారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేసిన కార్యాలయానికి దరఖాస్తులు అందించేందుకు నిరుద్యోగులు ఎగబడ్డారు. అప్లికేషన్లు అందించేందుకు ఆశావహులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో అక్కడి పరిస్థితి తొక్కిసలాట వాతావరణాన్ని తలపించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

భారీ రద్దీని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దరఖాస్తులు సమర్పించే కౌంటర్‌లకు చేరుకునేందుకు ఆశావహులు ఒకరినొకరు నెట్టుకోవడం కనిపించింది. అంతేకాదు, అభ్యర్థులు కనీసం ఆహారం, తాగునీరు లేకుండా గంటల తరబడి వేచిచూశారు. ఇక చాలా మంది అస్వస్థతకు గురైనట్టు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

### ఎయిర్‌పోర్ట్ లోడర్ల పని ఇదే..

కాగా ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలను అందిస్తోంది. ఎయిర్‌పోర్ట్ లోడర్‌లు విమానంలో లగేజీని లోడ్ చేయడంతో పాటు అన్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అంతేకాదు బ్యాగేజ్ బెల్ట్‌లు, ర్యాంప్ ట్రాక్టర్‌లను కూడా ఆపరేట్ చేయాల్సి ఉంటుంది. ఒక విమానంలో లగేజీ, కార్గో, ఆహార సరఫరాల లోడింగ్‌కు కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. ఇక వీరి జీతం నెలకు సుమారు రూ.22,000 వరకు ఉంటుంది. అయితే చాలా మంది ఓవర్‌టైమ్ కూడా చేసి నెలకు రూ.30,000లకు పైగా సంపాదిస్తుంటారు. ఈ ఉద్యోగానికి చదువు ప్రాథమిక అర్హత ఉంటే సరిపోతుంది. కానీ, అభ్యర్థి శారీరకంగా బలంగా ఉండడం ఎంపికలో ముఖ్యం అవుతుంది.

ఎయిర్‌పోర్ట్ లోడర్ ఖాళీల గురించి తెలిసి ప్రథమేశ్వర్ అనే ఓ వ్యక్తి ఇంటర్వ్యూ కోసం ఏకంగా 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి ముంబై చేరుకున్నాడు. బీబీఏ రెండో సంవత్సరం చదువుతున్నానని చెప్పాడు. ఈ జాబ్ వస్తే చదువు మానేస్తావా అని ప్రశ్నించగా.. "ఏం చేస్తాం. అంత నిరుద్యోగం ఉంది మరి. ప్రభుత్వం మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను" అని ప్రథమేశ్వర్ చెప్పాడు. కాగా ఇటీవల గుజరాత్‌లోతీ భరూచ్ జిల్లా అంక్లేశ్వర్‌లో ఓ కెమికల్ కంపెనీలో వాక్-ఇన ఇంటర్వ్యూ జరగగా కేవలం 10 ఉద్యోగాల కోసం 1,800 మంది అభ్యర్థులు తరలివచ్చిన విషయం తెలిసిందే.

## ముగిసిన గడువు.. నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆ మూడు స్టేషన్లలో ఇక ఆగవు

కరోనా కారణంతో మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్లలో స్టాపుల ఎత్తివేత

ప్రయాణికుల ఆందోళన, ఉత్తమ్‌కుమార్ చొరవతో ఏడాది క్రితం పునరుద్ధరణ

అప్పట్లో ఏడాదిపాటు మాత్రమే రైళ్లు ఆపేలా ఆదేశాలు

ఈ నెల 19తో ముగియనున్న గడువు.. రిజర్వేషన్ల నిలిపివేత



**హైదరాబాద్ పెన్ పవర్:**నారాయణాద్రి, విశాఖ, చెన్నై ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఎల్లుండి నుంచి మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల రైల్వే స్టేషన్లలో ఆగకుండానే వెళ్లనున్నాయి. ఈ మూడు స్టాప్‌లను ఎత్తివేస్తూ రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కరోనా విజృంభణకు ముందు ఈ మూడు స్టేషన్లలో రైళ్లు ఆగేవి. అయితే కరోనా నేపథ్యంలో రైల్వే శాఖ ఈ స్టాపులను ఎత్తివేసింది. దీంతో ఉమ్మడి నల్గొండ, గుంటూరు జిల్లాల ప్రయాణికులు ఆందోళనకు దిగారు.

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో..

స్టాపుల ఎత్తివేతతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అప్పటి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైల్వే బోర్డు అధికారులను కలిసి విన్నవించడంతో ఏడాది క్రితం మళ్లీ ఆయా రైళ్లకు స్టాపులు ఏర్పాటు చేశారు. ఏడాది పాటు మాత్రమే అక్కడ రైళ్లను ఆపాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ గడువు ఈ నెల 19తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ రోజు నుంచి ఈ మూడు రైళ్లు ఇక్కడ ఆగకుండానే వెళ్లనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా స్టేషన్లలో రిజర్వేషన్లను నిలిపివేశారు. విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు నల్గొండ స్టాప్‌ను కూడా ఎత్తివేశారు.

# మళ్లీ పెరుగుతున్న టమోటా..
# రైతు బజార్లలో కిలో రూ. 50 పైనే..

**హైదరాబాద్ పెన్ పవర్:**మార్కెట్‌లో మళ్లీ పెరుగుతున్న టమాట ధరల సెగ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు తగులుతున్నది. తగ్గినట్టే తగ్గి తిరిగి పుంజుకున్న టమాట రేట్లు.. హైదరాబాద్? రైతు బజార్లలో కిలో రూ.50 దాటింది .. ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైల్లో కిలో టమాట రూ.90 పలుకుతున్నది.
మార్కెట్ లో టమాటా ధర మళ్లీ పెరిగిపోయింది.తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర మళ్లీ పరుగులు పెడుతోంది. కిలో టమాటా ధర రైతు బజార్లలో రూ.50గా విక్రయిస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు టమాటాల ధరలను చూసి వాపోతున్నారు. కాగా, ఇలా ధరలు పెరగడానికి కారణం.. పంట సాగును కొనసాగించడానికి నీరు లేకపోవడమే తక్కువ దిగుబడి వస్తుందని రైతన్నలు చెబుతున్నారు. వారం క్రితం కిలో రూ.9 నుంచి రూ.10కి విక్రయించిన ధరలు ఇప్పుడు దాదాపు ఐదు రెట్లు దాటింది. అంటే రైతు బజార్? లో ప్రస్తుతం టమాటా రేటు రూ. 50లు దాటింది.
%ూశ్రీంశీ =ఝఒ% :- తెలంగాణలో భారీ వర్షాలు



దేశ వ్యాప్తంగా అత్యంత ఖరీదైన కూరగాయాలు ఏదైనా ఉంది అంటే అది టమాటా అనే చెప్పావచ్చు. ఎందుకంటే.. ఇటీవలే కొంచెం తగ్గినట్లు తగ్గి మళ్లీ ధరలు అమాంతం ఆకాశాన్నంటుతున్నాయి. అయితే ఈ టమాటాలు ఇలా అధికంగా పెరగడానికి కారణం.. పంటను సాగు చేయడానకి కావలసిన నీరు లేకపోవడమే అంటున్నారు రైతులు. అసలు సరైనా సమయంలో వర్షలు పడకపోవడం, పంట చేతికి వచ్చే సమయంలో.. ఆకాల వర్షాలతో ఇలా పంట దిగుబడి చేతికందటం లేదని అన్నదాతలు చెబుతున్నారు. ఇలా మర్కెట్ లో మరోసారి టమాటా ధర భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు వాటిని కొనాలన్నా, వినియోగించాలన్న భయపడుతున్నారు. అయితే తాజాగా రాష్ట్రంలో వారం క్రితం విక్రయించిన టమాటా ధర ఇప్పుడు అమాంతంగా పెరిగిపోయింది.
%ూశ్రీంశీ =ఝఒ% :- యాదాద్రిలో 56 మంది ఉద్యోగుల బదిలీ
వాతావరణ మార్పులతో గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా టమాటా సరఫరాకు అంతరాయం కలిగించాయని వ్యవసాయశాఖాధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా ( జులై 17 నాటికి) పరిస్థితి మరింత దిగజారింది. పరిమిత సరఫరా టోకు ధరలలో తీవ్ర పెరుగుదలకు కారణమైందని, ఫలితంగా రిటైల్ ధరలను కూడా ప్రభావితం చేసిందని వ్యవసాయశాఖాధికారులు చెప్పారు. టమాటా ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్? నిపుణులు అంచనా వేస్తున్నారు, టమాట పంట ఎంత త్వరగా చేతికి వస్తే అంత త్వరగా ధరల తగ్గుదల ఆధారపడి ఉంటుందన్నారు. అయితే కిలో రూ.20 నుంచి 40 మధ్య వచ్చే అవకాశం ఇప్పుడే లేదన్నారు.

## క్వారీ గుంతలో పడి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సహా ముగ్గురి మృతి

**సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం బొప్పారంలో విషాదం**

**ఉదయం క్వారీని చూసేందుకు వెళ్లిన శ్రీపాల్ రెడ్డి, రాజు, ఆయన కూతురు**

**క్వారీలో పడిపోయిన కూతురు**

**ఆమెను కాపాడే క్రమంలో అందరూ మృతి**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. క్వారీ గుంతలో పడి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సహ ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటన ఆత్మకూరు (ఎస్) మండలం బొప్పారంలో చోటు చేసుకుంది. శ్రీపాల్ రెడ్డి, రాజు స్నేహితులు. వీరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. శ్రీపాల్ రెడ్డి బిల్డర్ కాగా, రాజు సాఫ్ట్ వేర్ ఇంజనీర్. మంగళవారం వీరు ఓ విందులో పాల్గొన్నారు.
బుధవారం ఉదయం శ్రీపాల్ రెడ్డి, రాజు, ఆయన కూతురు క్వారీని చూసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో రాజు కూతురు క్వారీలో పడిపోయింది. గుంతలో నీరు ఉండటంతో ఆమెను కాపాడేందుకు శ్రీపాల్ రెడ్డి, రాజు అందులోకి దిగారు. ఈత రాకపోవడంతో ముగ్గురూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ...
## రేపటి నుంచి అమలు: పొన్నం ప్రభాకర్

**రూ.2 లక్షల రుణమాఫీ అమలు కావడం సాహసోపేత నిర్ణయమన్న మంత్రి**

**రైతన్నల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని వ్యాఖ్య**

**రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

హైదరాబాద్ పెన్ పవర్:రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, ఇది రేపటి నుంచి అమలు అవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ అమలవడం పెద్ద సాహసోపేత నిర్ణయమన్నారు. ఈ రుణమాఫీతో రైతన్నల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శు భాకాంక్షలు తెలిపారు.



**శుభాకాంక్షలు తెలిపిన రేవంత్, బండి సంజయ్, కేసీఆర్**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏకాదశి, మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. 'ఆది పండుగగా భావించే%ొ% తొలి ఏకాదశి శు భాకాంక్షలు' అని ట్వీట్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా రాష్ట్ర ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. పీర్ల పండుగ హిందూ, ముస్లింల ఐక్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. మొహర్రం తెలంగాణ గంగా, జమున సంస్కృతికి ప్రతీక అన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యలతో జీవించాలని ఆకాంక్షించారు.

## కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి ఘటనపై స్పందించిన రేవంత్ రెడ్డి

బాలుడి మృతి తీవ్రంగా కలచివేసిందన్న ముఖ్యమంత్రి

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

వీధికుక్కల దాడిపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌లోని జనహర్ నగర్‌లో కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బాలుడి మృతి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వీధికుక్కల దాడిపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. పశువైద్యులు, బ్లూక్రాస్ వంటి సంస్థల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుక్కలు దాడి చేస్తే అన్ని ఆసుపత్రుల్లో తక్షణం వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రూ. 5 కోట్లతో బ్యాంక్ మేనేజర్ పరారీ




**హైదరాబాద్ పెన్ పవర్:**నిజామాబాద్ జిల్లా కేంద్రంగా భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. అయితే యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని తెలిసింది. ప్రైవేటు వ్యక్తుల పేరిట రూ.కోట్లల్లో స్కాం చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు గుర్తించిన లెక్కల ప్రకారం 42 మంది ఖాతాల్లో రూ.5 కోట్ల కుంభకోణం జరిగినట్లు తెలుస్తోంది. శివాజీ నగర్ బ్యాంకులో పని చేస్తున్న బ్యాంక్? మేనేజర్? అజయ్? ..ముద్ర, బిజినెస్, పర్సనల్, విద్యా, ఓ.డి. రుణాల పేరుతో ఖాతాదారుల పేర్ల తో రుణాలు తీసుకున్నాడు. అయితే వాటిని లబ్దిదారుల ఖాతాకు కాకుండా నేరుగా తన ఖాతాలకు మళ్లించాడు. ఆ తర్వాత పలువురికి ఈఎంఐ చెల్లించాలని బ్యాంకు నుంచి వారి ఫోన్లకు సందేశాలు వెళ్లాయి. దీంతో పాటు మరి కొందరు డిఫాల్టర్ అయ్యారు.

బాధితులు బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా స్కాం జరిగిన విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై అప్రమత్తమైన యూనియన్ బ్యాంక్ అధికారులు అంతర్గత విచారణ చేపట్టారు. బాధితులను పిలిపించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రస్తుతం స్కాంకు పాల్పడిన సదరు అధికారి అజ్ఞాతంలో ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు అధికారులు ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు.

# 'పుట్టిన రోజే చనిపోయే రోజు' అని మెసేజ్ పెట్టి అదృశ్యమైన నరసాపురం ఎంపీడీవో

### 15న పని ఉందని చెప్పి మచిలీపట్టణం వెళ్లిన వెంకటరమణారావు

### అదే రోజు అర్ధరాత్రి దాటాక కుటుంబ సభ్యులకు మెసేజ్

### ఆయన కోసం గాలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**'ఈ రోజు నా పుట్టిన రోజు, నేను చనిపోయే రోజు కూడా ఇదే' అంటూ పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో మండవ వెంకటరమణారావు కుటుంబ సభ్యులకు పంపిన మెసేజ్ కలకలం రేపుతోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. విజయవాడ సమీపంలోని కానూరు మహదేవపురంలో ఉండే వెంకటరమణారావు నరసాపురంలో ఎంపీడీవోగా పనిచేస్తున్నారు. ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు సెలవు పెట్టిన ఆయన కానూరు వచ్చారు. 15న పని ఉందని, మచిలీపట్టణం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి, బయటకు వెళ్లారు. అదే



రోజు రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి ఫోన్ చేసి తాను బందరులో ఉన్నట్టు చెప్పారు. ఆ తర్వాత నుంచి ఆయన ఫోన్ ఆఫ్ అయింది. అయితే, అర్ధరాత్రి దాటిన తర్వాత 'నా పుట్టిన రోజైన 16వ తేదీయే.. నేను చనిపోయే రోజు కూడా. అందరూ జాగ్రత్త' అని కుటుంబ సభ్యులకు మెసేజ్ పంపారు.

అది చూసి అప్రమత్తమైన కుటుంబ సభ్యులు నిన్న ఉదయం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు వెంకటరమణారావు వాహనం మచిలీపట్టణం రైల్వేస్టేషన్‌లోఉన్నట్టు గుర్తించారు. దీంతో మచిలీపట్టణం, విజయవాడలో ఆయన కోసం గాలిస్తున్నారు. వెంకటరమణారావు కనిపించకుండా పోవడానికి మాధవాయిపాలెం ఫెర్రీ రేవు పాటదారు 54 లక్షల రూపాయల బకాయిలు ఉండడమే కారణమని తెలుస్తోంది.

# తెలంగాణ ఆదాయం బాగుందని చంద్రబాబు కూడా చెప్పారు: బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**రుణమాఫీ అమలుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో ఆదాయం బాగుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చెప్పారని గుర్తు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతుబంధుకు పట్టాదారు పాస్ బుక్ ప్రామాణికం అన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాస్ బుక్ ప్రామాణికత అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. రుణమాఫీ ఇచ్చిన రైతుకు రైతు భరోసా ఎందుకివ్వరన్నారు. రుణమాఫీ ఒకే విడతలో అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందన్నారు.

ఏదో కొంతమందికి రుణమాఫీ చేసి సంబరాలు చేసేందుకు సిద్ధపడకండి... పట్టాదారు పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రుణమాఫీ డబ్బులు వేయాలని సూచించారు. లేకపోతే రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసినట్లే అన్నారు. పాస్‌బుక్ ప్రామాణికం అయినప్పుడు రైతు భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.

# విమానంలో అస్వస్థతకు గురైన ప్రయాణికుడు... సకాలంలో వైద్యసేవలు అందేలాజేసిన నారా భువనేశ్వరి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురికాగా, అదే విమానంలో ప్రయాణిస్తున్న సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి చొరవతో ఆ ప్రయాణికుడికి సకాలంలో వైద్యసేవలు అందాయి. ఆ విమానంలో శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస తీసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. శశిధర్ ప్రయాణిస్తున్న విమానంలోనే నారా భువనేశ్వరి కూడా ఉన్నారు. ఓ ప్రయాణికుడు అస్వస్థతకు గురైన అంశాలన్ని ఆమె ఏపీ ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎంవో సిబ్బంది విమానాశ్రయ అధికారులను ౚ అప్రమత్తం చేశారు. దాంతో తిరుపతి ఎయిర్ పోర్టులో విమానం వద్దకే డాక్టర్లను, అంబులెన్స్ ను తీసుకొచ్చారు. డాక్టర్లు సకాలంలో చికిత్స అందించడంతో ప్రయాణికుడు శశిధర్ కోలుకున్నాడు.

# సికింద్రాబాద్ ఐఆర్ఐఎఫ్ఎమ్ లో కొత్త కోర్సు...

## ఐఆర్ఐఎఫ్ఎమ్ లో కొత్తగా ఫోరెన్సిక్ అకౌంటింగ్, కార్పొరేట్ ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ కోర్సు

## కోర్సు వివరాలు తెలిపిన ఐఆర్ఐఎఫ్ఎమ్ అడిషనల్ డీజీ బి. సింగయ్య

## జులై 15న ప్రారంభమైన కోర్సు

హైదరాబాద్ పెన్ పవర్:సికింద్రాబాద్ మౌలాలిలోని ఇండియన్ రైల్వే ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ (ఐఆర్ఐఎఫ్ఎమ్) కొత్తగా ఫోరెన్సిక్ అకౌంటింగ్, కార్పొరేట్ ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ కోర్సును ప్రవేశపెడుతోంది. రైల్వే ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ లో ఈ తరహా కోర్సును తీసుకురావడం ఇదే ప్రథమం. జులై 15న ఈ కోర్సు ప్రారంభమైంది.

ఈ కోర్సును హైబ్రిడ్ విధానంలో రూపొందించారు. ఇండియన్ రైల్వేస్ అకౌంట్స్ సర్వీస్ (ఐఆర్ఏఎస్) అధికారులందరినీ క్రమేణా దీని పరిధిలోకి వచ్చేలా రూపకల్పన చేశారు.

రైల్వే బోర్డులో ఆర్థిక సభ్యురాలిగా వ్యవహరిస్తున్న రూపా శ్రీనివాసన్ ఈ కోర్సు ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచంలో పరిణామాలు త్వరితగతిన మారిపోతున్నాయని, దాదాపు అన్ని రంగాలు అమితవేగంగా




డిజిటలీకరణ చెందుతున్నాయని వివరించారు. డిజిటల్ రూపంలో ఉన్న ఏదైనా కచ్చితత్వంతో కూడుకున్నది అయ్యుంటుంది అనే ఓ నమ్మకం ప్రజల్లో ఉందని అన్నారు.

అయితే, డిజిటలీకరణ చెందిన డేటాను తారుమారు చేసే అవకాశాలు కూడా ఉన్నాయని, పెద్ద ఎత్తున డేటాను నిర్వహించేటప్పుడు ఇలాంటి లోటుపాట్లు గుర్తించడం కష్టమైన విషయం అని రూపా శ్రీనివాసన్ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో, భారీ స్థాయిలో డేటా నిర్వహించేటప్పుడు అందులో తప్పిదాలు ఎలా జరుగుతాయో గుర్తించాల్సిన అవసరం ఉందని, అందుకే ఫోరెన్సిక్ అకౌంటింగ్, డిజిటల్ మరియు సైబర్ ఫోరెన్సిక్స్ అంశాల్లో పరిజ్ఞానం పెంచుకోవడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. ఐపాస్ వంటి కొత్త అనువర్తనాలు (అప్లికేషన్లు), ట్రాఫిక్ అకౌంట్లు వంటి అంశాలపై విజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే ఈ కోర్సుకు రూపకల్పన చేయడంలో ఐఆర్ఐఎఫ్ఎమ్ కృషిని అభినందిస్తున్నట్టు తెలిపారు. కోర్సులో చేరిన వారు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు రూపా శ్రీనివాసన్ తెలిపారు.

ఇక, ఐఆర్ఐఎఫ్ఎమ్ డైరెక్టర్ జనరల్ అపర్ణ గార్గ్ మాట్లాడుతూ... ఈ నూతన కోర్సు ఐఆర్ఐఎఫ్ఎమ్ చరిత్రలోనే ఒక మైలురాయి వంటిదని అభివర్ణించారు. ఎన్ఎఫ్ఎస్ యూ (అహ్మదాబాద్), ఎన్ఎఫ్ఎస్ఎల్ (హైదరాబాద్) నిపుణులతో సంప్రదించి ఈ కోర్సును రూపొందించినట్టు వెల్లడించారు. కార్పొరేట్ సంస్థల ఆర్థిక వ్యవహారాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ కోర్సు ఉపకరిస్తుందని వివరించారు. ఐఆర్ఐఎఫ్ఎమ్... ఈ కోర్సులో బోధన కోసం కొందరు ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు, సీఆర్ఐఎస్, కాగ్ కార్యాలయంలో పనిచేసే అనుభవజ్ఞులైన అధికారులు, రిటైర్డ్ రైల్వే అధికారుల సేవలను కూడా వినియోగించుకుంటుందని అపర్ణ గార్గ్ పేర్కొన్నారు. ఈ కోర్సు మాడ్యూల్ లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తుంటామని, అందుకే, ఈ కోర్సులో చేరిన ప్రతి బ్యాచ్ నుంచి ఫీడ్ బ్యాక్ (అభిప్రాయ సేకరణ) తీసుకుంటామని, కోర్సును పూర్తి చేసిన వారి అనుభవాలు తెలుసుకుంటామని వెల్లడించారు. కాగా, ఐఆర్ఐఎఫ్ఎమ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ బి. సింగయ్య కోర్సు గురించి వివరించారు. ఈ కోర్సు కాల వ్యవధి రెండు వారాలు అని తెలిపారు. మొత్తం 60 గంటలు బోధన ఉంటుందని వెల్లడించారు. ఈ కోర్సు ప్రారంభోత్సవ సెషన్ కు వివిధ రైల్వే జోన్లకు చెందిన ముఖ్య ఆర్థిక సలహాదారులు, రైల్వే బోర్డుకు చెందిన సీనియర్ ఫైనాన్స్ అధికారులు హాజరయ్యారు.

# ఆ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు... అంటూ పోస్ట్ పెట్టి.. ఆ వెంటనే తొలగించిన కర్ణాటక సీఎం

## కన్నడిగులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్న సీఎం పోస్ట్

## బిల్లుపై సర్వత్రా విమర్శలు

## పోస్టును తొలగించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

## ఇలాంటి నిర్ణయాలతో పెట్టుబడులు వెళ్లిపోతాయని ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్:కర్ణాటకలో ప్రైవేటు సంస్థల్లోని గ్రూప్ సీ, డీ గ్రేడ్ పోస్టుల్లో కన్నడిగులకే 100 శాతం రిజర్వేషన్లకు వీలు



కల్పించే బిల్లుకు ఆమోదం తెలుపుతూ కర్ణాటక కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పారిశ్రామికవర్గాల నుంచి ఈ బిల్లుపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో బిల్లుకు సంబంధించి ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దానిని తొలగించారు.

ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపాక సిద్ధరామయ్య... కేబినెట్ ఆమోదం లభించిందంటూ పోస్ట్ పెట్టారు. రాష్ట్రంలోని ప్రైవేటు పరిశ్రమల్లో సీ, డీ గ్రేడ్ పోస్టులకు సంబంధించి 100 శాతం కన్నడిగుల నియామకాన్ని తప్పనిసరి చేసే బిల్లు కోసం మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అందులో పేర్కొన్నారు. ఈ గడ్డపై ఉద్యోగాలు కోల్పోకుండా చూడడమే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. తమది కన్నడిగుల ప్రభుత్వమని, వారి సంక్షేమమే ధ్యేయమని పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత ఈ పోస్టును ఆయన తొలగించారు.

మరోవైపు, కార్మిక మంత్రిత్వ శాఖ ఈ అంశంపై స్పష్టతను ఇచ్చింది. ప్రైవేటు సంస్థల్లో నాన్ మేనేజ్‌మెంట్ కోటాలో 70 శాతం, మేనేజ్‌మెంట్ కోటాలో 50 శాతం పోస్టులను మాత్రమే కన్నడిగులకు కేటాయించాలని తాము చెప్పినట్లు పేర్కొంది. బిల్లుపై విస్తృతస్థాయి చర్చకు అవకాశముందని, భయపడాల్సిన అవసరం లేదని ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే తెలిపారు. కేబినెట్ నిర్ణయంపై పారిశ్రామికవర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి నిర్ణయాలతో కంపెనీలు రాష్ట్రం వదిలి వెళ్లిపోతాయని, పెట్టుబడులు ఆగిపోతాయని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ విమర్శించారు. ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ఇలాంటి బిల్లును తీసుకువస్తుందంటే నమ్మలేకపోతున్నామన్నారు.